18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 26 మార్చి 2025 | పేజీలు 9


## బంగారు చీరలో ముత్యాలమ్మ దర్శనం



**చిల్లకూరు మేజర్‌న్యూస్:**

చిల్లకూరు మండలం, తూర్పుకనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మొదటి రోజు అయిన మంగళవారం బంగారు చీరలో ముత్యాలమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ వారి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ముత్యాలమ్మ దేవస్థానం కార్యనిర్వహన అధికారి నవీన కుమార్ తెలియజేశారు. అన్నీ శాఖల అధికారులు మంగళవారం నుండి జాతరలో విధులు నిర్వహించడంలో నిమగ్నమై ఉన్నారు.

## జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులు

**కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

మూడవ కలెక్టర్ల సదస్సులో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022-23 సంవత్సరానికి గాను సత్య సాయి జిల్లాలో తలసరి ఆదాయం రూ.2,19,234లు, అనంతపురం జిల్లాలో రూ.2,33,521లు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.1,93,763లుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువుగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి

మిగతా 2లో



## వడ్డీ వ్యాపారులు పిండేస్తున్నారు

**అవసరాలను బట్టి వడ్డీ**



- జిల్లాలో వడ్డీ వ్యాపారుల దోపిడీ దందా
- విచ్చలవిడిగా వడ్డీ వసూళ్లు
- అధిక వడ్డీలు.. ఆపై దౌర్జన్యాలు
- వత్తిళ్లు భరించలేక కొందరు పరార్
- అప్పులు తీర్చలేక మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం
- ఫైనాన్స్ ఇచ్చే వడ్డీ వ్యాపారుల ఆగడాలు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయ్
- దృష్టి సారించని పోలీసులు, రెవెన్యూ అధికారులు
- డబ్బులు కట్టకపోతే నీ అంతు చూస్తాం అనే బెదిరింపులు
- వీధికొక ఒక వడ్డీ వ్యాపారి
- జామీనుదారులను కూడా బెదిరింపులు
- పోలీస్ స్టేషన్లో డబ్బు ఉన్నోడికి ఒక న్యాయం.. డబ్బు లేనోడికి ఒక న్యాయం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లాలో వడ్డీ వ్యాపారులు పేదలను దోపిడీ వ్యాపారం చేస్తున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కిపేదలతోపాటు సామాన్యులు, కొందరు ఉద్యోగులు వడ్డీలు చెల్లించలేక విలవిల లాడుతున్నారు. జిల్లా కేంద్రమైన తిరుపతిలోనే కాక వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట, సుళ్లూరుపేటతో పాటు పలు ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారులు పెద్ద ఎత్తున డబ్బులను చేతులు మారుస్తున్నారు. మరీ తిరుమల కొండపైన అయితే రోజువారి వడ్డీల కింద లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఆర్థిక లావాదేవీల వల్ల అనేక సమస్యలతో రోజువారి

మిగతా 8లో

## గుట్టుగా కబ్జా....చోద్యం చూస్తున్న అధికారులు

- విలువైన భూములే లక్ష్యం
- జాతీయ రహదారి పక్కనే
- ఆయకట్టు రైతుల ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వనంబర్ జాతీయ రహదారిపక్కన ముత్యాలపాడు చెరువు లోతట్టు భూములు గుట్టుగా కబ్జా చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. జాతీయ రహదారి వెంబడి చెరువు లోతట్టు ప్రాంతంలో ఆక్రమణలతో ఆయకట్టుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు. నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులు ఆక్రమణదారులకు జీ హూజూర్ అంటూ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గూడూరు సబ్ డివిజన్‌కు ఐఎఎస్ అధికారి సబ్ కలెక్టర్‌గా వ్యవహరిస్తూన్నా డివిజన్‌లో జరుగుతున్న భూ కబ్జాలపై కన్నెత్తి చూడడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. నక్కల వారికండ్రిగ రెవెన్యూలో దాదాపు 63 ఎకరాలు ప్రభుత్వ భూములే అన్నట్లు 2007లో అప్పటి కలెక్టర్ ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ముత్యాల పాడుచెరువు (ఎఫ్‌టిఎల్) పరిధిలో ఆక్రమణదారులను ఖాళీ చేయించారు. రెవెన్యూలో ఆ తర్వాత కూడా ఈ భూములపై జరిగిన లావాదేవీల్లో తదనంతరం తహసిల్దార్‌లు ప్రభుత్వ భూములగానే గుర్తించి ఎటువంటి లావాదేవీలకు అస్కారం ఇవ్వలేదు. అయితే తాజగా ఈ భూముల్లో మరోసారి ఆక్రమణలకు దిగడంపై



మిగతా 2లో



## శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయంలో మార్చి 30వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుతో కలిసి టీటీడీ ఈఓ జె.శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని

మిగతా 2లో

## సప్తవర్ణ శోభితం కల్యాణ వేంకటేశ్వరస్వామి పుష్పయాగం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల

మిగతా 2లో



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ : 6.26 (బుధవారం)

సెహరి : 4.57 (గురువారం)

## ఆస్తి పన్ను రాయతీని సద్వినియోగం చేసుకోండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిదారులకు కల్పించిన రాయతీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈనెల 31 లోగా పన్నులు చెల్లించిన బకాయిదారులకు 50 శాతం వడ్డీలో రాయతీ వర్తిస్తుందని తెలిపారు. ఆస్తి పన్ను పై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు వరకూ పెండింగ్ ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ఇస్తూ జీవో జారీ చేసిందన్నారు.

## గోడపత్రికలు ఆవిష్కరణ

**కోట, మేజర్ న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సి.ఐ విభాగ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఆక్సిన్ జాతీయ సదస్సుకు సంబంధించిన గోడ పత్రిక విడుదల కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు వి.విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ



సదస్సును ఈ ఏప్రిల్ 12న భౌతికంగా జరుపునున్నామని, ఎందరో విద్యార్థులు దీనిలో పాల్గొని పలు నూతన సాంకేతిక అంశాలను ప్రదర్శించి, చర్చిస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని, తమదైన రంగాలలో రాణించాలని ఆకాక్షించారు. విభాగపతి అయిన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సదస్సులో పాల్గొని పేపర్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ విమాత్ను (ప్రాజెక్టు ప్రదర్శనలందు తమ (ప్రతిభను చాటి బహుమతులు పొందగలరని విన్నపంచారు. ఈ కార్యక్రమంలో ప్రోగం కన్వీనర్ శ్రీనివాసులు, ఇతర అధ్యాపకులు, విద్యార్థుల కోఆర్డినేటర్లు మహేశ్ రెడ్డి. సుప్రతీక పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ సభకు భారీగా తరలిరండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన యానాదుల



వర్గీకరణ కోసం ఏప్రిల్ 14వ తేదీన నెల్లూరులో జరగబోయే వర్గీకరణ మహాసభకు తిరుపతి చిత్తూరు జిల్లాలకు చెందిన యానాదులంతా పెద్ద సంఖ్యలో హాజరు కావాలని రేషన్ పోరాట సమితి నేతలు మల్లికార్జున, రామయ్యలు పిలుపు నిచ్చారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారిద్దరూ మాట్లా డారు. ఎస్టీ వర్గీకరణ బేరి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తలపెట్టామని, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి యానాదులకు ఎస్టీ వర్గీకరణ చేసి న్యాయంచేయాలని కోరారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యానాది సంఘం నేతలు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం లోని మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో బుధవారం రాష్ట్ర విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు అని ఎంపీడీవో మోహన మురళి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు తమ సమస్యలను తెలియజేయుటకు ప్రజా సమస్యల దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ జత చేసి ఫిర్యాదు చేయాలి అన్నారు. ఈ అవకాశాన్ని ఎస్ఆర్ పురం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఇఫ్తార్ విందులో తలపా దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్‌లోని మసీదులో రంజాన్ మాసంలో ఉపవాసముండే ముస్లిం సహోదరులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సహోదరులకు ఎంతో ప్రీతికరమైన రంజాన్ మాసంలో దేవుని పట్ల భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో ఉపవాసం ఉండే ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం పూర్వజన్మ సుకృతమని



తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆంటోనీ, మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసీ డీల్స్‌పై ఫ్లిప్‌కార్ట్ నూతన ప్రచారం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ ప్రచారం రూపొందించిందని ఫ్లిప్‌కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు, కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి, చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు. మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ.26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ.1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ.3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు.

## పన్ను చెల్లింపుపై 50శాతం వడ్డీ మినహాయింపు : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నులకు 50 శాతం వడ్డీ మినహాయింపు ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీ.ఓ.నంబర్ 46 ప్రకారం 25-03-2025న ఇప్పటి వరకు వున్న బకాయిలు మార్చి 31వ తేదీ లోపు ఒకేసారి చెల్లించిన యెడల ప్రస్తుతమున్న వడ్డీపై 50శాతం రాయితీ ఇస్తున్నామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బకాయిదారులు వినియోగించుకొని 31-03-2025 లోపు బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడవలెనని కోరారు. సెలవు రోజుల్లో కూడా నగరపాలక సంస్థ నందు కౌంటర్లు పని చేస్తాయని, ప్రజలు బిల్లులు చెల్లించాలని తెలిపారు. ప్రజలు అందరూ సకాలంలో బిల్లులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

## రహదారి ఆక్రమణలను పరిశీలించిన ఆర్డీఓ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబ కుప్పం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారిని ఆక్రమించిన విషయమై గత రెండున్నర నెలలుగా వివాదం కొనసాగుతుండగా మంగళవారం పలమనేరు ఆర్డిఓ భవాని మండల అధికారులైన తహసీల్దార్, ఎంపీడీఓలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆక్రమణ జరిగిందని నిర్ధారించుకున్న ఆర్డీఓ భవాని ఆక్రమణ దారులతో మాట్లాడుతూ అక్రమ కంచెను తొలగించాలని ఆదేశించగా, వారు తొలగించడానికి నిరాకరిస్తూ పిజిఆర్ఎస్ నందు ఫిర్యాదుదారుడైన జ్యోతినాథ్‌ను ఉద్దేశించి నోటితో చెప్పరాని విధముగా బూతులను తిట్టడం జరిగింది. ఉన్నత అధికారులైన ఆర్డీవో తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారి మండల సర్వేయర్ సచివాలయ సిబ్బంది అందరి సమక్షంలో బూతులు తిట్టడం చర్చనీయాంశంగా మారింది. సదరు విషయమై బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు జ్యోతినాథ్ తెలిపారు. ఈక్షేత్ర పర్యటనలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, మండల అభివృద్ధి అధికారి శ్రీధర్, మండల సర్వేయర్ లావణ్య, విఆర్ఓ రూపేష్, విలేజ్ సర్వేయర్ తేజ, జిఎంఎస్కే మాధవి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటోబోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం కత్తార్లపల్లి గ్రామం వద్ద షేర్ ఆటో ముందర చక్రం తెగిపోవడంతో ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలుకాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. చిత్తూరు జిల్లా పుంగనూరు సంతలో పొట్టేలు కొనుగోలు చేసి పుంగనూరు నుంచి పెద్దపంజాణి మండలం కరసనపల్లెకు ఆటోలో తరలిస్తుండగా. మార్గ మధ్యంలో కత్తర్లపల్లి గ్రామ సమీపంలో కత్తర్లపల్లి గ్రామ సమీపంలో ఆటో ఫ్రంట్ వీల్ తెగిపోవడంతో ఆటో బోల్తా పడి పల్టీలు కొట్టింది. ఈ సంఘటనలో కరసనపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ (వయసు70) చీమనపల్లి గ్రామానికి చెందిన అశోక్ (వయసు17)ఆటో డ్రైవర్ పురుషోత్తం (వయసు25) తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని 108 వాహనం ద్వారా పుంగనూరు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకటరమణ,అశోక్, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సిఫారసు చేశారు.పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## విద్యార్థినిపై ఉపాధ్యాయుడి అఘాయిత్యం

### తల్లిదండ్రుల దేహశుద్ధి... పోలీసులకు అప్పగింత
### ఉపాధ్యాయుడు సస్పెండ్: ఎంఇఓ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిక్కవరం ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్థించడంపై తల్లిదండ్రులు కన్నెర్ర చేశారు. మంగళవారం మధ్యాహ్నం పాలశాలకు వెళ్లిన విద్యార్థిని తల్లిదండ్రులు తమ కుమార్తె పట్ల అసబ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడు మధుకి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఉపాధ్యాయుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాలుగు నెలలుగా ఉపాధ్యాయుడు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి వ్యవహార శైలిపై పలు ఆరోపణలు వస్తున్నా విద్యాశాఖ అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే మండలంలోని ఉడతావారిపాళెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడి వ్యవహారంలో కూడ అధికారులు ఇలా వ్యవహరించడం వల్లే మరో సంఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసులు కూడ ఫిర్యాదు లేదన్న సాకుతో వారితో కుమ్మక్కై రాజీ అయింది తాము ఏమి చేయలేమన్నట్లు చేతులు దులుపుకుంటున్నారు. సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందచేశారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయుడు మధుని విదుల నుంచి తప్పించినట్లు ఎంఇఓ రవూఫ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# నగర పాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం మధ్యాహ్నం జరిగింది. నగర మేయర్ ఎస్ అముద అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కమిషనర్ పి నరసింహ ప్రసాద్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కె.నిర్మల, ఆర్ శశి కుమార్, ఎస్ సుష్మ, కె అశోక్‌లు హాజరయ్యారు. స్టాండింగ్ కమిటీలో భాగంగా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ప్రధానంగా 2024-25 సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలను, 2025-26 సంవత్సర బడ్జెట్ అంచనాలను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి సర్వసభ్య సమావేశానికి పంపడానికి అనుమతించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఫారెస్ట్ రోడ్డు నందు వేలూరు రోడ్డు బీసీ భవన్ నుండి మ్యాంగో భవన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూపొందించిన అంచనాలను సాధారణ నిధుల నుంచి వ్యయం చేయడానికి స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై స్టాండింగ్ కమిటీ చర్చించి ఆమోదముద్ర వేశారు. సమావేశంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా.లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# విడతల వారీగా అన్ని గ్రామాలకు అంతర్గత రోడ్ల నిర్మాణం

**– ఎమ్మెల్యే విజయశ్రీ**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో విడతల వారీగా అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుంద ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు. ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని కుప్పారెడ్డిపాలెంలో పూర్తయిన సి సి రోడ్డు, 4 గోశాలల శిలా పాలకన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి బాటలు వేస్తారని పేర్కొన్నారు.ఏడు లక్షల సిమెంట్ రోడ్డు, 10 లక్షల 10 వేల తో నాలుగు గోశాలల నిర్మాణాలను ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు.గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి కూటమి తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో జరుగుతుందని చెప్పారు. ఆమె ఇచ్చిన పథకాలన్నిటిని విడతల వారీగా పూర్తి చేసేందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పక, కార్యాచరణ వైపు అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసు నాయుడు,ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, మైనార్టీ నాయకులు షబ్బీర్, పార్టీ నేతలు శ్రీహరి రెడ్డి, మనోహర్ రెడ్డి, విజయ్, నాగేంద్ర నాయుడు, ఉదయ్ కుమార్ గోపాల్ రెడ్డి బాబునాయుడు ప్రమీలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కోసం కష్టపడిన వారికే నామినేటెడ్ పదవులు

**– శ్రీకాళహస్తి నియోజకవర్గానికి నిరంతరం కృషి**
**– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమావేశం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన వారందరికీ తలుపుతట్టు పదవులు ఇస్తున్నామని కార్యకర్తలు నిరుత్సాహపడకుండా గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నివేదిక సిద్ధం చేసి రాష్ట్ర కార్యాలయానికి పంపించడం జరిగిందని టిడిపి ఆవిర్భావ దినోత్సవం నాటికి ప్రతి గ్రామంలో టిడిపి జెండా రెపరెప లాడాలని కార్యకర్తలకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలు అభివృద్ధి జరిగే విధంగా ప్రవేశపెట్టి నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి గురించి అసెంబ్లీలో చర్చ లేదని నేడు నియోజకవర్గంలో సమస్యలపై అసెంబ్లీలో చర్చించి అభివృద్ధి జరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 31 లోపు పార్టీ కోసం కష్టపడిన వారందరికీ నామినేటెడ్ పదవులు వస్తాయని కార్యకర్తలు నిరోత్సాహక పడవద్దు అని తెలిపారు. ఏప్రిల్ నెలలో టిటిడి ప్రభుత్వంలో ఎన్టీఆర్ నివాస గృహాలు డిడీలు కట్టిన వారందరికీ అందించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం ముస్లింలకు ఇఫ్తార్ విందులి రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు



ఇప్పటికే షాదీ మహల్ అన్నిటికీ ప్రత్యేక రంగులు వేయడం జరిగిం దని, ముస్లింలకు కావలసిన సదుపాయాలు అన్ని ఏర్పాటు చేయడం జరిగిం దని, శుక్రవారం సాయంత్రం ముస్లింలకు ఇఫ్తార్ విందు హైదరాబాదు నుంచి వచ్చే మాస్టర్లచే రుచికరమైన హైదరాబాద్ బిర్యాని అందించడం జరుగు తుందని. ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ చేసుకోవాలని ముస్లింలు కోరారు. శ్రీకాళహస్తి తిరుపతి జూనియర్ మహిళా కళాశాల శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ జూనియర్ మహిళ కళాశాల కాంపౌండ్ స్థలం కబ్జాకు గురి అయినదని తెలిసింది. వెంటనే విచారణ చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కాంపౌండ్ కు నిధులు మంజూరు చేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతామని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజవర్గం అభివృద్ధి కొరకు అసెంబ్లీలో చర్చలి అసెంబ్లీ సమావేశాలలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గం వర్గం అభివృద్ధికి సంబంధించి సుమారు 30 సమస్యలు మాట్లాడడం జరిగిం దని తెలిపారు. శ్రీకాళహస్తి అంబేద్కర్ భవనం స్థలాలు శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవన ప్రారంభించి. అంబేద్కర్ భవనం నిర్మాణంకు కష్టపడిన అంబేద్కర్ వాదులకు ఇంటి స్థలాలు ఇప్పించి న్యాయం చేస్తామని తెలిపారు. కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కొంతమంది అంబేద్కర్ నగర్‌లో ఇంటి స్థలాలు ఇప్పిస్తామని లక్షలు రూపాయలు దండుకొని పేదలను మోసం చేస్తున్నారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లిపార్టీ నామినేటెడ్ పదవులులి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన గెలుపు కొరకు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు మార్చి నెలాఖరు లోపు నామినేటెడ్ పదవులు. పార్టీ పదవులు ఇప్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, పాల సొసైటీ చైర్మన్ రావెళ్ల మునిరాజు నాయుడు, మాజీ కౌన్సిలర్ బషీర్, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, ఖాదర్ భాషా, గోపి, రేణుకా దేవి, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, ఆర్మొగం, అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ.. మేలో తల్లికి వందనం...

**– హర్షం వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా టీడీపీ నాయకులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఏప్రిల్ నెలలో మెగా డీఎస్సీ, మే నెలలో తల్లికి వందనం పథకాలను అందిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ తెలిపారు. మంగళవారం విజయవాడలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ, మే నెలలో తల్లికి వందనం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన పట్ల చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తల గౌరవాన్ని ప్రజల్లో మరింత పెంచిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. మెగా డీఎస్సీ ప్రకటించడం పట్ల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తుందని అన్నారు. గత జగన్మోహన్ హయాంలో ఐదు సంవత్సరాల్లో డీఎస్సీ ఊసే లేదని, పలువురు విద్యార్థులు నిరుద్యోగులు కంటికి కాయలుగా కాసే విధంగా ఎదురుచూసి నిరాశకు లోనయ్యారని అన్నారు. గత వైసిపి పాలనలో ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగుల కంట్లో కారం కొట్టారు అని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చినప్పుడు వెంటనే 16,357 టీచర్ ఉద్యోగాలకి ప్రకటనలు ఇస్తానని ప్రకటించడంతో నిరుద్యోగుల ఆనందానికి అవధులు లేదని అన్నారు. మే నుండి తల్లికి వందనం ఇస్తానని



ప్రకటించడం ప్రతి తల్లికి ఆనందానికి అవధులు లేవన్నారు . ఇంటిలో ఒక బిడ్డ ఉంటే ఒక్కరికి ఎంతమంది ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తానని ప్రకటించడం ముఖ్యమంత్రి యొక్క నిబద్ధతకు నిదర్శనం అని గతంలో జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పేరుతో రూ 15 వేలు ఇస్తామని చెప్పి 13000 ఇచ్చి ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఇస్తానని చెప్పి, కేవలం ఒక బిడ్డకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నా జగన్ మోహన్ రెడ్డికి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక అర్హత లేదని తూర్పుర పట్టారు. రైతు భరోసాని మూడు విడతలుగా ఇస్తానని హామీ ఇవ్వడం రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూపర్ సిక్స్‌లో చెప్పిన ప్రతి మాటను కూడా అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి, బడ్జెట్లో కేటాయించడం కలెక్టర్ సమావేశంలో ప్రకటించడం సంతోషదాయకం, కనీసం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకుల యొక్క గొంతులో పచ్చివేలక్కాయ పడ్డట్టు అయిందని అవహేళన చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, ఐరాల మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, తెలుగు యువత పూతలపట్టు నియోజకవర్గం కార్యదర్శి వినోద్ కుమార్, మండల కోశాధికారి జ్యోతినాథ్ పాల్గొన్నారు.

# మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలం

**– అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు**
**– భజనమండళ్ల గోవింద నామస్మరణతో మార్మోగిన నడకమార్గం**

**తిరుపతిబ్యూరో , మేజర్‌న్యూస్:** పూర్వం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామివారి కృపకుపాత్రులయ్యారని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు చెప్పారుఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అలిపిరి పాదాల మండపం మెట్లోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాలరావు మాట్లాడుతూ శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ దాస



సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 700 మందికిపైగా భజనమండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు.

## కట్ట పుట్టాలమ్మ దర్శనానికి ఆహ్వానించిన బి వాసు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధిగాంచిన శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయాన్ని సందర్శించాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఆహ్వానించినట్లు శ్రీ కట్టా పుట్టాలమ్మ ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త వాసు తెలిపారు. మండలంలో కరకంబాడిలోని తిరుపతి కడప జాతీయ రహదారి రోడ్డు పక్కన వెలసిన శ్రీ కట్ట పట్టాలమ్మ దేవాలయం ఆవరణలో మంగళవారం ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త కురకాల్వ వాసు విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం వాసు మాట్లాడుతూ ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర ముదిరాజ్ మహాసభకు విచేసిన కేంద్రమంత్రి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పర్యటన వచ్చినప్పుడు ఆలయాన్ని తప్పకుండా సందర్శించి అమ్మవారిని దర్శించుకుంటానని తెలిపారని అన్నారు.





## ఎమ్మెల్యేని కలిసిన జనసేన నియోజకవర్గ బాధ్యులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** చెన్నై ఫర్టిలైటీ సెంటర్ అధినేత, కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వివిం థామస్ చెన్నైలో కలిసి గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధిపై ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ చర్చించారు.

## టీటీడీకి రూ.10.11 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి చెందిన గౌరవ్ ఐరెన్ అనే భక్తుడు మంగళవారం శ్రీవేంకటేశ్వర సర్వ శ్రేయస్ ట్రస్టుకు 10,11,111/- విరాళంగా అందించారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



## బకాయి ఉన్న ఆస్తి పనులను చెల్లించండి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పురపాలక శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వులు మేరకు2024-2025 సంవత్సరములకు సంబంధించిన బకాయి ఉన్న ఆస్తి పనులపై మరియు అంతకుమునుపు సంవత్సరములకు సంబంధించిన బకాయి ఉన్న ఆస్తి పనులు మొత్తం మార్చి 31వ తేదీలోగా చెల్లించిన వారికి ఆస్తిపన్నుపై గల వడ్డీ పై 50% వడ్డీ మాఫీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి మంగళవారం తెలిపారు.

## సుగుటూరు గంగమ్మను దర్శించుకున్న చల్లా బాబు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని సుగుటూరి గంగమ్మను గంగ జాతర సందర్భంగా పట్టణ ప్రజల ఆహ్వానం మేరకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి సి.వి.రెడ్డి పోలీస్ గిరి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ హరి మహేంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అదాలత్ ద్వారా 8 సమస్యలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ అదాలత్ నిర్వహించిన సదస్సులో చైర్ పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయులు మూర్తి ఎనిమిది అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు, నగిరి కార్వేటినగరం సబ్ డివిజన్ చెందిన విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు. ఆదాలత్ ద్వారా వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, ఎస్సీ ఇస్మాయిల్ అహ్మద్, డి ఈ సురేష్ కుమార్ మూడు డివిజన్ నుంచి ఏడీలు ,ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** టి.దేవిప్రియ ప్రిన్సిపల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎమ్.వి. శ్రీధర్ రెడ్డి, చిత్తూర్ గోల్డ్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఈ నెల 24 నుండి 29వ తేదీ వరకు పుతలపట్టు గ్రామం లోని హరిజనవాడలో "యువత ఆరోగ్యం"పై దృష్టి పెట్టి నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) ప్రత్యేక శిబిరాన్ని లయన్స్ క్లబ్‌తో కలిసి నిర్వహిస్తున్నారు. ఈ శిబిరం కోసం మందులు రెడ్ క్రాస్ ద్వారా అందించబడినది. ఈ వారపు కార్యక్రమంలో యువతను ప్రభావితం చేస్తున్న ఆరోగ్య, సామాజిక సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం కార్యక్రమం కింద ప్రణాళికలలో ఉన్నవి యువత ఆరోగ్య స్క్రీనింగ్స్: కంటి, దంతాలు, రక్తహీనత, నెలవారి సమస్యలు, మాదకద్రవ్యాల నివారణ వంటి ఆరోగ్య సమస్యల కోసం స్క్రీనింగ్స్ నిర్వహిస్తారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన , ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలు, మానసిక ఆరోగ్యం, నైపుణ్యాల అభివృద్ధిని పెంచేందుకు టైలరింగ్, అంబ్రాయిడరీ, ఆభరణాలు తయారీ వర్క్ నిర్వహించబడతాయి. వినోదకరమైన కార్యకలాపాలు: ఆకట్టుకునే ఆటలు, కార్యకలాపాలు నిర్వహించబడతాయి, విజేతలకు బహుమతులు అందజేస్తారు.ఈ కార్యక్రమాన్ని ఎస్.వి. నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్, పిహెచ్.సి. మెడికల్ ఆఫీసర్, డాక్టర్ అరవింద్, సి. హెచ్.ఓ శ్రీనివాస్ మూర్తి, క్లబ్ సభ్యులు సానుకూలంగా నిర్వహించనున్నారు. వివిధ రంగాల నైపుణ్యాలను సమీకరించి యువత కోసం ఉపయోగకరమైన ఈ కార్యక్రమాన్ని చేపడతారు.



# టీటీడీ కళ్యాణ మండప నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

**- ఎమ్మెల్యే ఆదిమూలం చొరవతో రెవెన్యూ, టీటీడీ సర్వే బృందం సంయుక్తంగా భూసర్వే**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడులో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులు తొలగుతోంది. ఇప్పటికే ఒకసారి శిలాఫలక ఆవిష్కరణ,రెండోసారి భూమిపూజ జరిగిన విషయం విధితమే.అయితే టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి కేటాయించిన గంగ స్థలానికి సంబంధించి తెలుగు గంగఅధికారులు అభ్యంతరం లేవనెత్తారు. దీంతో నిర్మాణానికి సంబంధించి గుత్తేదారుడు పనులను నిలిపివేశారు.ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దీనిపై దృష్టి సారించారు.ఈ క్రమంలో మంగళవారం తహసిల్దార్ రాజశేఖర్, గంగ డిఈ శ్రీహరి,టిటిడి సర్వే ఇంజనీరింగ్ అధికారుల బృందంతో ఎమ్మెల్యే ఆదిమూలం వారపు సంత వద్దకు చేరుకున్నారు.కళ్యాణ మండపం నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగింపుపై గంగ అధికారులతో చర్చించారు.ఈ నేపథ్యంలోనే గంగ కాలువ గట్టు నుంచి బఫర్ జోన్ను మినహాయించి మిగిలిన స్థలంలో కళ్యాణం మండపం నిర్మాణం చేపట్టడానికి మరో మారు సర్వే నిర్వహించారు.ఈ క్రమంలో మండల రెవెన్యూ సర్వేయర్ చంద్రశేఖర్, సచివాలయ సర్వేయర్ గిరి, టీటీడీ సర్వేయర్ హరినాథ్, డిప్యూటీ సర్వేయర్ దీప,ఏఈ రుద్రరాజు గురు ప్రసాద్ బృందం సర్వే నెంబరు



352/2 లో 0-92 సెంట్లు భూమికి సంబంధించి నలు దిక్కుల సర్వే చేసి రాళ్లను పాతారు.ఎట్టకేలకుటిటిడి కళ్యాణ మండపం పనులు ప్రారంభానికి లైన్ క్లియర్ చేయడం జరిగింది.నియోజవర్గ కేంద్రమైన సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మించాలని కాళ్లరిగేలా తిరిగి ఎమ్మెల్యే కళ్యాణ మండపం మంజూరు చేయించిన విషయం తెలిసిందే.అయితే కళ్యాణ మండపం నిర్మాణానికి కేటాయించిన భూమి రెవిన్యూ, తెలుగు గంగా ప్రాజెక్టు వారికి చెందినది కావడంతో సమస్య తలెత్తి నిర్మాణం సాగలేదు.దీనిపై ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షించడంతోనిర్మాణ పనులు మొదలుపెట్టడానికి మార్గం సుగమం అయింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్, సిఐ మురళి, విద్యుత్ శాఖ ఏడి రమేష్,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం(బాషా),శశిమోహన్ నాయుడు మురళి (కోళ్ల చిన్న) నారాయణ, శివానందం, ప్రభాకర్ రెడ్డి, జడేరి సర్పంచ్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లుడు ఆన్లైన్ బెట్టింగ్ కోసం అత్త చీటీల పేరుతో మోసం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జబ్బార్ లేఔట్ లో నివసిస్తున్న అమ్ములు అలియాస్ లత టిఫిన్ అంగడి నడుపుతూ చుట్టు పక్కల నివసిస్తున్న ఆడవాళ్ళ దగ్గర చీటీల పేరుతో సుమారు 50 లక్షలు వసూలు చేసి మోసం చేసిందని బాధితులు ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అమ్ములు అల్లుడు శివానంద్ నెల్లూరులో ఒక గవర్నమెంట్ స్కూల్ టీచర్‌గా పని చేస్తూ ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడి బెట్టింగ్లో పోగొట్టిన డబ్బు కోసం ఈ చీటీ డబ్బులు వాడుకున్నట్టు మోసపోయిన వారు తెలిపారు. అత్త అమ్ములు అల్లుడు ఆన్లైన్ మీటింగ్‌లో పోగొట్టిన డబ్బు కట్టడానికి చీటీ కట్టిన వారి డబ్బు తీసుకొని నెల్లూరులో ఉన్న అల్లుడు శివానంద దగ్గరకు పరారైనట్టు సమాచారం.



## నివాస స్థలాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**నగరి, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు లోని నెత్తం కండ్రిగ దళిత వాడలో నివసించు దళితులకు నివాసం ఉంటున్న స్థలాలకు ఇంటిపట్టాలు ఇవ్వాలని కోరు తూ మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పూరీఇల్లులు నిర్మించుకొని సుమారు 80 కుటుంబాల జీవిస్తున్నారు వీరు నివాసం ఉన్న స్థలాలకి ఇంటి పట్టాల కేటాయించాలని అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం కాలేదు. ఈరోజు రాజకీయ పార్టీలు కూడా ఒక ఓటరుగా గుర్తిస్తారు. కానీ వారికి సమస్యలు ఉన్నాయి. సమస్యలు పరిష్కరించే దిశగా రాజకీయ పార్టీ నాయకులు స్పందించడం లేదు. ఈరోజు గ్రామాల్లో కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుతూ ఒక ఇంటిలో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తున్నారు స్థలాలు చాలా నందున ఇల్లు నిర్మించుకున్న చోట వారికి ఇంటి పట్టాలి ఇచ్చి అర్హులైన వారికి కూడా కొత్తగా ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఇంటి పట్టాలు ఇవ్వాలని అర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ రేపు నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఇందులో అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి నివాసం ఉన్న స్థలాలకి ఇంటి పట్టాలి ఇచ్చి అర్హులైన దళిత పేదలకు కూడా ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. రేపు వ్యక్తిగత అర్జీలతో నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గరకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు యేసయ్య, మధుబాబు, సురేష్, మహేంద్ర, మధు, సుబ్బమ్మ, రాసతి, కాంచన, రాణి, కుందెమ్మ, బిందు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మొండి బకాయిల వారికి శుభవార్త

**- మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి**

**పలమనేరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉత్తర్వులు జీవో నెంబర్ 45 మేరకు ఈనెల 25వ తేదీ నుండి బకాయి ఉన్న ఆస్తి పన్నుపై అపరాధ రుసుంతో 50 శాతం మినహాయింపు చేసి యున్నారు. పలమనేరు పురపాలక సంఘ పరిధిలో ఆస్తిపన్ను, బకాయి ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీ దగ్గర్లో ఉన్న సచివాలయము నందు గాని మున్సిపల్ కార్యాలయము కౌంటర్ నందు గాని ఏక మొత్తంగా 31వ తేదీ లోపు చెల్లించిన ఎడల ఆస్తిపన్నుపై అపరాధ రుసుముతో 50 శాతం మినహాయింపు చెల్లించవచ్చును. అదేవిధంగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్, సెక్రటరీ వారు మార్కెట్ కమిటీ యొక్క బకాయి ఆస్తి పన్ను 7,86,032 చెక్కును చెల్లించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## వచ్చే నెల నాలుగున ప్రేక్షకుల ముందుకు రీషాబ్ సినిమా




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వచ్చే నెల నాలుగో తేదీన ప్రేక్షకుల ముందుకు రీషాబ్ సినిమా విడుదల కానున్నట్లు ఆ చిత్ర దర్శకులు అశ్విన్ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకులు మాట్లాడుతూ వర్గాల ప్రజలకు నచ్చుతుందని, ప్రజలందరూ సినిమా థియేటర్లకు వెళ్లి మాత్రమే ఈ సినిమా చూడాలని కోరారు. రాయలసీమ సామాజిక నేపథ్యంలో సినిమా కొనసాగుతుందని చెప్పారు.తమిళ్, హిందీ భాషల్లో కూడా 4 తేదీన విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న సినిమాలను ప్రోత్సహించడానికి తాను ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్ గా స్వర్గీయ విలక్షణ నటుడు సూర్యప్రకాశ్ రెడ్డి మల్లికా రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో హీరో జీవన్ రెడ్డి, అలైక్య, చిత్రంలోని నటీనటులు పాల్గొన్నారు.

## పెన్షన్ మంజూరు చేయాలని ఎంపీడీఓకి వినతి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం గాజంకి పంచాయతీ విరాటపురం (ఎస్టీ కాలనీ)సుభద్ర లేట్. గిరికి పెన్షన్ మంజూరు చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ పొన్న ఆదేశాల మేరకు కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళికి వినతి పత్రం జనసేన నాయకులు అందజేశారు. అధ్యక్షులు విజయ్ టౌన్ అధ్యక్షులు, రాజేష్, మండల యువత అధ్యక్షులు నరసింహా, నియోజకవర్గ యువజన సంయుక్త కార్యదర్శి అన్నామలై, పాల్గొన్నారు.

## ఇంటింటికి చెత్తబుట్టలు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని గొడుగు చింత పంచాయతీ పరిధిలోని గ్రామాలకు సర్పంచ్ నక్కా బాబు, పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో సర్పంచ్ బాబు మాట్లాడుతూ చెత్తబుట్టలను ప్రజలు వినియోగించుకుని, చెత్తను సేకరించి బుట్టల ద్వారా చెత్త సంపద కేంద్రాలకు తరలించే విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, ముని, భాస్కర్ నాయుడు, దాము, నవీన్ నాయుడు, వెంకటాద్రి, మురళి తదితరులు పాల్గొన్నారు.



## 28న ఉగాది పురస్కారాలు ప్రదానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈనెల 28వ తేదీ శుక్రవారం శ్రీవిశ్వావసునామ ఉగాదిని పురస్కరించుకొని తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న పలువురికి ఉగాది పురస్కారాలు అందించనున్నట్లు సంస్థ అధ్యక్షులు పి.తులసి నాథం నాయుడు తెలిపారు. పలమనేరులోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందరూ సంప్రదాయ వస్త్రధారణలో విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

## నూతన ఫ్యాప్టో కార్యవర్గ ఎన్నిక సమావేశం ఆహ్వానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఫ్యాప్టో శాఖ ఆదేశాల మేరకు నేడు యుటిఎఫ్ ఆఫీస్, (చిత్తూరు జడ్పీ ఆఫీస్ వెనకాల)నందు మధ్యాహ్నము 4.00 పీఎం గంటలకు చిత్తూరు జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం నిర్వహిస్తారు. కావున ఫ్యాప్టోలోని సభ్య సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఈ కార్యవర్గ సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరుతున్నాము. ఈ సమవేశంలో చిత్తూరు జిల్లా ఫ్యాప్టో కొత్త కార్యవర్గం ఎన్నిక జరుపబడుతుంది. ఈ సమావేశానికి ఎన్నిక పరిశీలకులుగా పి. నరోత్తమ రెడ్డి, ఎస్ ఏ ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాజరవుతున్నారు. కావున ఫ్యాప్టో సంఘ సభ్యులు అందరూ కూడా ఈ సమావేశానికి విచ్చేసి జయప్రదం చేయాలని ఏ.మునాఫ్ కోరారు.



## మాన్యువల్ స్కావెంజిపై ఆర్డీఓ సమీక్ష సమావేశం



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో మాన్యువల్ స్కా వింజింగ్ నిషేధ చట్టం 2013 అమలుపై మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రస్తుతం ఇలాంటి కార్యకలాపాలు జరగడం లేదన్నారు. ఇంకా భవిష్యత్తులో చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామమని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు.అదే రీతిలో అధికారులకు సూచనలు కూడ సున్నితంగానే ఇచ్చారు. పౌరులంతా అవగాహన కలిగి. ఎవరైనా మాన్యువల్ స్కావెంజింగ్ చియిస్తే వెంటనే మాకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి విరాళం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధిలో భాగంగా నాయుడుపేట మండలం మేనకూరుకు చెందిన మమ్.యస్. అగర్వాల్ పరిశ్రమ వారు సి.యస్.ఆర్. కింద 1లక్ష యాభై వేలు రూపాయిల చెక్‌ను మంగళ వారం సూళ్లూరుపేట శాశన సభ్యులు నెల వల విజయ శ్రీ కి పరిశ్రమకు చెందిన ప్రతి నిదులు అందించారు.ఆ విరాళం చెక్ ను ఆసుపత్రి కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత సూళ్లూరు పేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఉపయోగ పడే ఎక్సెరే మిషన్ రిపేరు. అదే విధంగా విద్యుత్ . మరిమత్తులకు మాత్రమే ఉపయోగించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భర్త పార్ధసారధి, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి తిరు మూరు సుదాకర్ రెడ్డి, పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యదర్శి ఎ.జి.కిషో ర్, రాష్ట తెలుగు యువత అధ్యక్షులు మచ్చా మాధవ నాయుడు, గాడి నారాయణ రెడ్డి, ఆసుపత్రి కమిటీ సభ్యులు హనుమంత్ రావు, సతీష్, సరితా, పరిశ్రమకు చెందిన శ్రీనివాసులు, డి.జి. యమ్. సంతోష్, అసిస్టింట్ మేనేజర్ మదుసూధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెరియవట్టు గ్రామం వద్ద 23వ తేదీన జరిగిన కార్ ప్రమాదంలో గాయపడిన ఆరుగురిలో ఒకరు చెన్నై తాంబరం ప్రాంతానికి చెందిన మాదేశ్ (21) చెన్నై స్టాండ్లీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు హాస్పిటల్ కి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం బంధువులు అప్పగించినట్లు ఎస్సై కే కొండప నాయుడు తెలిపారు.

## విద్యార్థులకు క్రీడా సమాగ్రి పంపిణీ

**బంగారుపాలెం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై ఎన్.పి.విక్రమ్ తన స్వగ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తన తండ్రి, చెల్లెలు జ్ఞాపకార్థం స్థానిక ఎమ్మెల్యే మురళీ మోహన్, మండల టిడిపి అధ్యక్షుడు ఎన్.పి.జయప్రకాష్ నాయుడుల చేతుల మీద మంగళవారం క్రీడా సామగ్రి వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎన్.పి. జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని మీకు ఆట స్థలం ఏర్పాటుకు ఎమ్మెల్యేకి తెలిపి ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎన్.పి.విక్రమ్ మాట్లాడుతూ మా తండ్రి ఈ కార్యక్రమాన్ని 30సం రాలు ముందు నుండి చేపట్టారని ఇప్పుడు అదే కార్యక్రమాన్ని మా కుటుంబం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఎవరైతే 10వ తరగతిలో స్కూల్ కి ఫస్ట్ వస్తారో వారికి లాప్ టాప్ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గొప్ప స్థాయికి వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.పి.జయచంద్ర నాయుడు,ఎన్ పి.శ్యామలమ్మ,ఎన్. పి. శిరీష, ఎన్. పి. ఇషిక, ఎన్. పి.సర్యూ స్థానిక సర్పంచ్ షీబా స్వామిదాసు,ఎంపిటిసి ప్రసన్న విజయకుమార్, ఎన్.పి.ధరణి,జనార్ధన్ గౌడ్,నాగరాజ గౌడ్,మడుపోలూరు సూరి,టి.కె.హరిప్రసాద్, బెజవాడ చందు, బెజవాడ నవీన్,భార్గవ్ చౌదరి ,ఎన్.పి.విక్రమ్ కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు,మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చాటూరు టూటౌన్‌లో డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ

**పిచ్చాటూరు మేజర్ న్యూస్:** పిచ్చాటూరు టూ టౌన్ లో డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రూ.4.00 లక్షల నిధులతో 200 మీటర్ల మేరకు ఈ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామన్నారు. అలాగే టూ టౌన్ లోని మిగిలిన అన్ని వీధులకు మురికి కాలువల నిర్మాణం త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. పంచాయితీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అన్నీ విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని రోస్ రెడ్డి తెలిపారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీఓ మోహన మురళి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడు తూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు ప్రజల అవసరార్థం రెడ్ క్రాస్ వారు ఆరోగ్య కేంద్ర సిబ్బంది సంయుక్తంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని కొనియాడారు. డాక్టర్ గౌరీ మాట్లాడుతూ ఈ వేసవిలో ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు మరియు ప్రజలు దాహం తీర్చడానికి అవసరమైనటువంటి చలివేంద్ర కేంద్రాన్ని అడిగిన వెంటనే ఏర్పాటు చేసినటువంటి రెడ్ క్రాస్ సొసైటీ జీడి నెల్లూరు మెంబర్ పాపి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## నవోదయకు విద్యార్థి జాశ్విన్ ఎంపిక

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నవోదయ కు వెదురుకుప్పం మండలం వావిలి చేను గ్రామానికి చెందిన జస్విన్ విద్యార్థి ఎంపికయ్యారు. ఐదవ తరగతి నుండి ఆరవ తరగతిలో ప్రవేశాలకు జరిగిన నవోదయ పరీక్షలో బాలాజీ రెడ్డి కుమారుడు జాశ్విన్ ఎంపిక కావడం పట్ల ఆ గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాస్వి న్ విద్యార్థి పెనుమూరు లోని శ్రీ విజ్ఞాన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతూ ఆరవ తరగతి ప్రవేశానికి నవోదయ పరీక్ష వ్రాయగా ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి రెడ్డి, గుణశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మునస్వామి లు అభినందనలు తెలిపారు.





## ఆశా కార్యకర్తలకు యూనిఫాం పంపిణీ

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు వైద్య పరంగా అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి ప్రతి ఏటా ఒక్కొక్కరికిరెండు జతలు యూనిఫామ్ దుస్తులను ఉచితంగా అందిస్తున్నది అన్నారు. మాతా శిశు సంక్షేమం వైద్య పరంగా ప్రజలకు అందే సేవలలో ఆశా కార్యకర్తలు కీలక భూమిక పోషిస్తున్నారని వారిని మరింత ఉత్తేజపరిచేందుకే ప్రభుత్వం ఉచితంగా ప్రతి ఏటా యూనిఫామ్ దుస్తులను అందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత సేవలు అందించాల్సిన బాధ్యత ఆశా కార్యకర్తలపై ఉందని వేసవికాలం ప్రారంభమైన దృష్ట్యా రైతులు, పశువులు కాపరులు గొర్రెల కాపరులకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఉదయం 10:30 వరకు మాత్రమే పొలం పనులు అవగాహన కల్పించాలన్నారుచేయాలని అనంతరం సాయంత్రం నాలుగున్నర పైన పొలం పనులకు కానీ గొర్రెలు మేపడానికి కానీ వెళ్లాలని వారికి అవగాహన కల్పించాలన్నారు. వేసవిలో ఎండలు అధికంగా ఉన్న కారణంగా మిగిలిన సమయంలో పొలాల్లో ఉంటే వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉందని కనుక ఎండ తీవ్రతం దృష్టిలో ఉంచుకొని ఉదయం సాయంత్రం వేళలోనే పనులకు వెళ్లాలని వారికి సూచించాలని ఆశ కార్యకర్తలను వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సెల్వరాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రవం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి డివిజన్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు రెవెన్యూ డివిజన్ కార్యాలయం, నగరిలో నిర్వహించ బడ్డాయి. ఈ ఎన్నికలో అందరు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరి స్తామని తెలిపారు. ఈ ఎన్నికలను నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, చిత్తూరు జిల్లా శాఖ నుండి అసోసి యేట్ అధ్యక్షులుగా పి. పన్నీర్ సెల్వం ఎన్నికల అధికారిగా నియ మించారు. ఎన్నికల అధికారిగా . పి. పన్నీర్ సెల్వం సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నగరి డివిజన్ లోని ఓటు హక్కు కలిగిన అందరు సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో క్రింద పేర్కొన్న అభ్యర్థులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు: అధ్యక్షులు: జి. ధనంజయులు, ఉప తహశీల్దారు, తహశీల్దారు కార్యాలయం, నగరి అసోసియేట్ అధ్యక్షులు: శేషగిరి రావు, తహశీల్దారు, తహశీ ల్దారు కార్యాలయం, నింద్ర ఉప-అధ్యక్షులు: టి. అశోక్, ఉప తహశీ ల్దారు, తహశీల్దారు కార్యాలయం, విజయపురం ఎ. స్వరూప రాణి, ఉప-తహశీల్దారు, తహశీల్దారు కార్యాలయం, కె. నగరం కె. నిలా వతి, ఉప-తహశీల్దారు, తహశీల్దారు కార్యాలయం, నింద్ర ప్రధాన కార్యదర్శి: గౌరి శంకర్, ఉప-తహశీల్దారు, ఆర్. డి. ఓ. కార్యాలయం, నగరి సంయుక్త కార్యదర్శులుగా కె. మహేశ్, ప్రధాన సహాయకుడు, ఆర్. డి. ఓ. కార్యాలయం, నగరి, ఎన్. చంద్రయ్య, ఓ. ఎస్., తహశీల్దారు కార్యాలయం, నగరి కృష్ణ లేజ, జూనియర్ సహాయకుడు, తహశీల్దారు కార్యాలయం, నగరి కోశాధికారి: వి.ఎస్. రెడ్డియప్పన్, మండల రెవెన్యూ ఇంస్పెక్టర్, తహశీల్దారు కార్యాలయం, కె. నగరం, సభ్యులు: టి. బాలకృష్ణయ్య, ఓ.ఎస్.జఫర్, జూనియర్ సహాయకుడు, తహశీల్దారు కార్యాలయం, కె. నగరం.



# గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

## నగరి సబ్-డివిజన్ పరిధిలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, 2.35 కేజీల గంజాయి, మోటార్ సైకిల్ స్వాదీనం. మహమ్మద్ సయ్యద్ అజీజ్, డియస్పి, నగరి. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు నగరి సబ్–డివిజన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, అమ్మడం, కొనడం, సేవించడం పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఒక వైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు గంజాయి అక్రమరవాణా, అమ్మడం పైన ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యమైన ప్రదేశాలలో ప్రత్యేక బీట్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, డ్రోన్‌ల ద్వారా గంజాయి సేవించే ప్రదేశాలు, నేరాలు ఎక్కువ జరిగే ప్రదేశాలలో ప్రత్యేక నిఘా. అందులో భాగంగా 24.03.2025వ తేది నగరి ఇన్స్పెక్టర్ యన్. విక్రమ్‌కి రాబడిన సమాచారం మేరకు, మండల డిప్యూటీ తహశీల్దారు, రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో పాటు నగరి తిరుత్తణి మెయిన్ రోడ్డుకి ఆనుకొని వున్న వి.కె. ఆర్. పురం వద్ద మోటార్ సైకిల్ పెట్టుకొని గంజాయి అమ్ముతున్న వి.కె.ఆర్.పురం గ్రామంలో నివాసం వున్న అబ్బాస్, ఓజికుప్పం గ్రామానికి చెందిన మోహన్‌లను అదుపులోకి తీసుకొని విచారించి, వారి వద్ద నుండి 2.35 కేజీల గంజాయి విలువ సుమారు రూ.32 వేలు ఒక మోటార్ సైకిల్ వాహనం, వారి యొక్క మొబైలు ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. పైఇద్దరు గంజాయిని ఓజి కుప్పం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద కొని అమ్ముతున్నట్లు తెలిసింది, వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. ఈ కేసులో ప్రతిభ చూపిన సిబ్బంది ఇంద్ర కుమార్, గోపి, గజేంద్ర, రమేష్, పవన్ కళ్యాణ్ మొదలగు వారిని అభినందించడమైనది. విద్యార్థులు మరియు యువత గంజాయి బారిన పడి జీవితాన్ని పాడుచేసుకోకుండా సామాజిక భాద్యతగా, గంజాయి రవాణా, కలిగి వుండటం, అమ్మడం, సేవించడం మొదలగు విషయాలను ప్రజలు పోలీస్ వారికి తెలియజేసి గంజాయి నిర్మూలనకు సహకరించవలసిందిగా కోరడమైనది.

**అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు:**

1. ఎ .ఆబ్బాస్, వయస్సు : 39 సం.లు : తండ్రి, లేట్ అబ్బాస్ రెహ్మాన్ ప్రస్తుత నివాసం:, వి కె ఆర్ పురం గ్రామం నగరి మండలం, చిత్తూరు జిల్లా, శాశ్వత నివాసం: మురకంబట్టు గ్రామము, తిరుత్తణి తాలూకా. తమిళనాడు 2. కె. మోహన్ :వయస్సు, 30సం.లు. నా తండ్రి పేరు లేట్ కె. రవి, ఓ జి . కుప్పం గ్రామమునగరి చిత్తూరు జిల్లా, మండలం.

# తుడా ప్లాట్స్ అమ్మకాలు వేగవంతం చేయండి

## ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడా టవర్స్ అమ్మకాలు వేగవంతం చేయాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుడా ప్లాట్స్ అమ్మకాలు తదితర అంశాలపై మంగళవారం తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్‌కు వేలం పాట నిర్వహించగా విశేష స్పందన లభించిందని అన్నారు. టవర్స్ నిర్మాణ పనుల్లో ఆలస్యం అవుతోందని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.



అందరూ పాల్గొని టవర్స్ అమ్మకాలు వేగవంతం చేయాలని అన్నారు. రానున్న ఫిబ్రవరి లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కృష్ణారెడ్డి ఈఈ రవీంద్ర అధికారులు పాల్గొన్నారు.

# 27న జిల్లాలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కో ఆప్టెడ్ సభ్యుల ఎన్నికల నిర్వహణ

## చిత్తూరు జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో మార్చి 27న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కో ఆప్టెడ్ సభ్యుల ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలో ని జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో ఈనెల 27న జిల్లా లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కో ఆప్టెడ్ సభ్యుల ఎన్నికల నిర్వహణ పై జెసి, డిఆర్ఓకె.మోహన్ కుమార్, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడుతో కలసి చిత్తూరు పలమనేరు



కుప్పం ఆర్డీఓ లు,సంబంధిత ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ జిల్లాలో మార్చి 27 న రామకుప్పం, సదుం, తవణంపల్లి, పెనుమూరు, విజయపురం మండలాలో ఖాళీగా ఉన్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కో ఆప్టెడ్ మెంబర్స్ ఎన్నికల నిర్వహణ జరుగుతుందని, ఎంపిడిఓలు, పిఓలుగా వ్యవహరిస్తారన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రశాంతంగా వాతావరణంలో ఎన్ని కలను నిర్వహించాలన్నారు.ప్రతి మండలా నికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, ఇందులో భాగంగా రామకుప్పం మండలానికి కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, సదుం మండలానికి ఆర్డీఓ పలమనేరు భవాని, తవణంపల్లి మండలానికి చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, పెనుమూరు మండలానికి పెనుమూరు తహశీల్దార్ శరవణ కుమార్, విజయపురం మండలానికి నగరి ఆర్డిఓ భవాని శంకరిలను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సభ్యులకు ఎంపిడిఓల ద్వారా నోటీస్ లను అందించడం జరిగిందని, ఎన్నికలు నిర్వహించే సమావేశ మందిరంలో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసుకోవాలను సూచించారు. ఎన్నికకు సంబంధించి కోరంను పాటించాలన్నారు. సభ్యులను ఎన్నుకున్న అనంతరం నోటీస్ బోర్డులో ఎన్నుకోబడిన వారి వివరాలను ఉంచాలన్నారు. సభ్యులు తగినంత మంది హాజరు కానీ పక్షంలో మరుసటి రోజు 28 ఉదయం 11 గంటలకు ఎన్నికలు నిర్వహించా లని, కొత్తగా ప్రతిపాదనలు స్వీకరించడం ఉందన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో పోలీస్ బందోబస్త ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని అన్న ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, పలమనేరు, కుప్పం ఆర్డీవోలు, శ్రీనివాసులు, భవాని, శ్రీనివాసులు సంబంధిత మండలాల ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారులు పిండేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

వడ్డీ కింద అప్పులు చేస్తూ రోజంతా వ్యాపారం చేసి సాయంకాలం లోపల తెచ్చిన డబ్బులకు వడ్డీతో సహా జమ చేస్తూ నానా నరకయాతనలు అనుభవిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో అడ్డుచెప్పేవారు లేకపోవడంతో వారి ఆగడాలకు అంతు లేకుండా పోతోంది. రూ.3 నుంచి రూ.10 వరకు వడ్డీ లాగుతూ పేదలను దోపిడీ చేస్తున్నారు. నెలవారీ, డైలీ(రోజు) కలెక్షన్ల పేరుతో కాలం గడిస్తున్నారు. ఈ వ్యాపారుల ఒత్తిళ్లు తట్టుకోలేక కొందరు ఇళ్లు వదిలి వెళ్లిపోతుంటే.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొందరు వ్యాపారులు రుణగ్రహీతలు ఇళ్లు, స్థలాలను తాకట్టుపెట్టుకుని చివరకు దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నట్లు వెలుగు చూస్తున్న కథలెన్నో మనం రోజు చూస్తూనే ఉన్నాం.

తిరుపతి పట్టణ పరిసర ప్రాంతాలలో వ్యాపారుల దగ్గర నిత్యం వడ్డీ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. ఈ ప్రాంతం అధిక వడ్డీలకు కేంద్రంగా మారిందన్నది స్థానికుల అభిప్రాయం. గత మూడు దశాబ్ధలకాలంగా ఈ ప్రాంతంలో లక్షలతో ప్రారంభమైన రోజువారీ వడ్డీవ్యాపారం ఇపుడు కోట్లలలోకి చేరుకుంది. ఈ ప్రాంతంలో ఈ వ్యాపారంతో కొంతమంది ఆస్థులు కోట్లకు పడిగెత్తుతున్నారు ప్రముఖులు, రాజకీయ నేతలతో మంచి సంబంధాలను తన వ్యాపారానికి అనుకూలంగా మార్చుకుంటూ వడ్డీవ్యాపారంతో పాటు, ఫైనాన్స్, చిట్స్, తనఖా వ్యాపారంతో కుబేరులవుతున్నారు.

**అనుమతి లేకుండానే...** జిల్లాలో ఎలాంటి అనుమతి లేకుండానే వ్యాపారులు విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రధానంగా ఫైనాన్స్, తాకట్టు వ్యాపారాలు చేయాలన్న నిబంధనలు ప్రకారం అనుమతి తీసుకోవాల్సి ఉంది. రెవెన్యూ, రిజి స్టేషన్, పోలీసుశాఖ ద్వారా లైసెన్సులు కలిగి ఉండాలి. లైసెన్సులు పొందిన వారు త్రమే నియమ నిబంధన లకు లోబడి వ్యాపారాలు కొనసాగించాలి. కానీ జిల్లాలో ఎక్కువ మందికి ఎలాంటి లైసెన్సులు లేవు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారి దోపిడీకి కళ్లెం వేయాలని బాధితులు వాపోతున్నారు. అధిక వడ్డీలకు సంబంధించి కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత వడ్డీ వ్యాపారులు పోలీసులకు కాసులు సమర్పించి చర్యలు తీసుకోకుండా చూసుకుంటున్నారని కొందరు బాధితుల ద్వారా తెలిసింది. మరికొందరు పోలీసులైతే కేసులు నమోదు చేయకుండా వడ్డీ వ్యాపారులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి మెండుగానే ఉన్నాయ్.

**ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా...** ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా... జిల్లాలో కొందరు వడ్డీ వ్యాపారుల కొత్త రకం దోపిడీకి తెరలేపారు. సామాన్యులు, మధ్యతరగతి వారికి వడ్డీకి ఇస్తే సక్రమంగా చెల్లించలేరనే ఉద్దేశంతో ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులున్న ఉద్యోగులను తెలుసుకుని వారికి రూ.100కు రూ.3 నుంచి రూ.5 లెక్కన వారి అవసరాలను బట్టి మరెంత రెట్టింపు వడ్డీలతో అప్పు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు వడ్డీ వ్యాపారులు ఉద్యోగుల వద్ద ఏటీఎం కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకాలు తీసుకుని అప్పుగా డబ్బులు ఇస్తున్నారు. ఇలా పలు రకాల గ్యారెంటీలతో వడ్డీ వ్యాపారులు జిల్లాలో ప్రజల శ్రమను దోచుకుని కోట్లకు పడగలెత్తారని సమాచారం. రుణ గ్రహీతలు మాత్రం వడ్డీలు చెల్లించలేక నానా తంటాలు అవస్థలు పడుతున్నారు.

**బాధితులు తెలుసుకోవాల్సిన అంశాలు...** బాధితులు చట్టంపై అవగాహన ఉంటే కొంతవరకు వడ్డీ జలగల నుంచి బయటపడే అవకాశం ఉంది. వడ్డీ వ్యాపారం చేయాలంటే తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి. ఫైనాన్స్ ఇవ్వడానికి లైసెన్స్ లేకుండా అధిక వడ్డీలకు అమౌంట్ ఇచ్చి వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన వడ్డీకే అప్పులు ఇవ్వాలి. అధిక వడ్డీలు వసూలు చేసినా, అక్రమాలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. న్యాయస్థానంలో ప్రాసిక్యూట్ చేయవచ్చు. రుణగ్రహీత బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పుడు వారు పట్టించుకోకపోతే దగ్గరలోని రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలి. కాల్ మనీ అనేది ఒకప్పుడు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, తీసుకున్న వారిని తీవ్రంగా వేధించే పద్ధతి. అయితే, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం వలన ఇది ఇప్పుడు లేదు. కాల్ మనీ వ్యవహారంలో బలవంతంగా చెక్కులు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు తీసుకోవడం, తీసుకున్న అప్పుకు రెట్టింపు వడ్డీలు వసూలు చేయడం, మహిళలను లైంగికంగా వేధించడం వంటి నేరాలు జరుగుతాయి. ఈ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేసింది. అధిక వడ్డీలు వసూలు చేసే వారి గురించి సమాచారం తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు హెచ్చరికలు కూడా జారీ చేసిన సందర్భాలు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో విశ్వం విద్యార్థుల విజయకేతనం

### -ఎంపిక అయిన 37 మంది విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలో 2025-2026 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో విక్రమ్,గోపిక,జీవన్ సాయి రెడ్డి,శరత్ చంద్ర,నవదీప్ యాదవ్,జాహ్నవి,జస్వంత్,మిథున్ మిహాల్,నితీష్ సాయి,సోహిని, అబ్యూదయి,సోహిత్ తదితరులతో పాటు 37 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా:ఎయన్.విశ్వనాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ..గత 35 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ..జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు, అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తున్నట్లు తెలియచేశారు.

## రైతులకు సబ్సిడీ పశుగ్రాస విత్తనాలు పంపిణీ



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొలమడుగు రైతు సేవా కేంద్రంలో మండల పశు వైద్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ ద్వారా పశుగ్రాస విత్తనాలు మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాడి రైతులను ఆదుకోవడానికి పశువుల కొరకు సబ్సిడీ ద్వారా పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు రైతులకు తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ పంపిణీ కార్యక్రమంలో కొలమడుగు రైతు సేవా కేంద్ర సిబ్బంది,ఏ హెచ్ఏ రాజేష్, రమేష్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నాగరాజు,కొలమడుగు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డితో పఠాన్ ఫరీద్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్ ఆంధ్రప్రదేశ్ వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిని శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి సూచనల మేరకు మర్యాద పూర్వకంగా కలిశారు. పఠాన్ ఫరీద్ మంగళవారం విజయవాడ తాడేపల్లిగూడెం వద్ద ఉన్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయానికి చేరుకొని సజ్జల రామకృష్ణారెడ్డికి శాలువ కప్పి, బొకే, జ్ఞాన ప్రసూనాంబిక దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుని ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి నియోజకవర్గ స్థాయిలో ఎక్కడైతే మైనార్టీలు ఉన్నారో అక్కడికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఇప్పటి నుంచే పార్టీ అభివృద్ధికి సైనికుల పనిచేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడాలని కోరారు. సజ్జలను కలిసిన వారిలో శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నాగోలు శ్రీనివాసులురెడ్డి, వైయస్సార్సీపి శ్రీకాళహస్తి మండలం యువత అధ్యక్షుడు, రెడ్డిపల్లి సర్పంచ్ వేంపల్ల సురేంద్ర యాదవ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు బంగారు దిలీప్, కాపిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు మహిళలు



భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే మా భాద్యత : ఏఎస్పీ రవి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ .వి హర్షవర్ధన్ రాజు అదేశాలు మేరకు"ప్రజల భద్రతే మా భాద్యత" అనే నినాదంతో ట్రాఫిక్ పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్పీ రవి మనోహరాచారి ఆధ్వర్యంలో తిరుపతి పట్టణం లో ఉన్న శ్రీజ పాల సంస్థ లో పని చేయుచున్న సుమారు 560 మంది ఉద్యోగులకు ట్రాఫిక్ పై తో పాటు రాంగ్ రూట్ లో వెల్లడం వల్లన కలిగే నష్టాల పై వివరించారు.ట్రాఫిక్ పై ప్రత్యక్షంగాను ఆన్లైన్ ద్వార ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... రోడ్డుపైకి ఏ వాహనాన్ని అయిన తీసుకువచ్చే ముందు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తోటివారికి నష్టం కల్గించను ఉండాలని వాహనాన్ని నడపాలి అనుకుని వారాలన్నారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎమైయిదిలే అనుకుంటే ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి తోటి వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరూ రాంగ్ రూట్ లో వెళ్ళడం పరిపాటిగా మారిపోయింది దన్నారు.రాంగ్ రూట్ లో వెళ్ళడం వలన జరిగే అనార్ధాల గురించి వివరించారు. రాంగ్ రూట్ లో వెళ్ళితే ఇంటికి త్వరగా వెళ్ళవచ్చని వెళ్లి... వారితో పాటు ఇతరులకు ఇబ్బంది కల్గిచడంతోపాటు రోడ్డు యాక్సిడెంట్స్ కూడా జరుగుతున్నయన్నారు. ఇప్పటికైన ప్రజలు స్పందించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సుబ్బారెడ్డి, సంజీవ్ కుమార్, శ్రీజ సి.ఎం.ఓ. తిమ్మప్ప ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తారవిందు ఏర్పాటు చేసిన పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పార్టీలకు అతీతంగా ముస్లింలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం చంద్రగిరిలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.రంజాన్ నెలఉపవాసం విరమించిన ముస్లింలకు ఆయన పండ్లుఅందజేశారు.ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం పవిత్రమైన నెల అని, ఇది మత సామరస్యానికి ఉదాహరణ అని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. నెలవంక కనిపించినప్పటి నుంచి ముస్లింలు ఉపవాసం ఉండి భక్తితో ప్రార్థనలుచేస్తారని తెలిపారు.రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలకు ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. పలు సమస్యలు నా దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ముస్లిం పెద్దలకు సోదరులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఎన్నికల తరవాత మనమంతా ఒక్కటే.
పార్టీలకతీతంగా కలసి పని చేద్దాం. అభివృద్ధిని కలసి సాధిద్దాం. అని ముస్లింలకు పిలుపు నిచ్చారు. ముస్లింలకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు లోస్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు. ఎమ్మెల్యే స్వయంగా అందరిని పలకరిస్తూ వడ్డించడం ఎంతో సంతోషంగా ఉందని ముస్లింలు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అంద చేసిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ : తిరుపతి నియోజకవర్గంలోని ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయ నిధి



చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు.మంగళవారం మధ్యాహ్నం తన నివాసంలో లబ్ధిదారులకు చెక్కులు ఆయన పంపిణీ చేశారు. 42వ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కు చెందిన సత్యనారాయణకు మూడు లక్షలా యాభై మూడు వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందించారు. అలాగే 9వ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ కాలనీకి చెందిన మునిబాలకు చెందిన చెక్కును ఆయన తల్లికి అందించారు. అనారోగ్యంపాలై ఆస్పత్రి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న వారికి కుటుంబంలో పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సిఎం సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తుండటం నిజంగా వరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్, కెఎంకే లోకేష్, బత్తెన మధు, రుద్రకిషోర్, శిరీష, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫెలో ప్రోగ్రామ్

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** ఎమిలియా బి.స్మిత్ పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ మిస్టర్ సెంథిల్ కుమార్ పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ స్పెషలిస్ట్, యూఎస్ కాన్సులేట్ జనరల్, హైదరాబాద్ వారితో ప్రొఫెసర్ వి.ఉమ,




వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ యన్.రజని రిజిస్ట్రార్‌తో యూఎస్ ప్రభుత్వ నిధులతో రానున్న ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫెలో ప్రోగ్రామ్ గురించి సంభాషించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్‌లకు, యువ అధ్యాపకులకు ఉపాధి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు అకడమిక్ రైటింగ్ కోసం ఇంగ్లీష్‌పై శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించబడింది. ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి డీన్ ప్రొఫెసర్.ఆర్.ఉష అసోసియేట్ డీన్, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, ప్రొఫెసర్.టి.భారతి, డీన్,డెవలప్మెంట్, ప్రొఫెసర్.వై.ఎస్.శారద హెడ్, ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు చర్చల్లో పాల్గొన్నారు. క్యాంపస్‌లో ఈ కార్యక్రమాన్ని సులభతరం చేయడానికి ప్రొఫెసర్.పి.హరి పద్మారాణి కీలక పరిచయ వ్యక్తిగా వ్యవహరిస్తారు. సెంథిల్, ఎమిలియా స్మిత్ ప్రొఫెసర్ వి.ఉమ యూఎస్ కాన్సులేట్ మద్దతుతో క్యాంపస్‌లో ప్రారంభించగల రంగాలపై చర్చించారు.